18.10.2024

5pm

# క్విక్ టుడే

QUICK TODAY DAILY తెలుగు దినపత్రిక

EDITOR: GILLALA BUCHI REDDY 8125972476

EVENING EDITION

RNI NO: TELTEL/2023/86487

QUICKTODAYNEWS.COM

## 20న వారణాసిలో ప్రధాని పర్యటన



**వారణాసి, అక్టోబర్18:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 20న తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించనున్నారు. సుమారు ఆరు గంటలపాటు కాశీలోనే బస చేయనున్నారు. ఉత్తరాదిన పెద్ద పండుగగా జరుపుకునే దీపావళి పర్వదినానికి కొద్ది రోజుల ముందే వారణాసితో సహా దేశవ్యాప్తంగా రూ. 3,254.03 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లను చేపట్టనున్నారు. రూ.380.13 కోట్లతో 15 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, రూ.2,874.17 కోట్లతో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ సిగ్రా స్పోర్ట్స్ స్టేడియంలో బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచే దేశంలోని 6 విమానాశ్రయాలను అభివృద్ధి చేసే ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. బాగ్‌దోగ్రా (బెంగాల్), దర్భంగా (బీహార్), ఆగ్రా (యూపీ) విమానాశ్రయాల్లో కొత్త సివిల్ ఎన్‌క్లేవ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

### కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం

### ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, అక్టోబర్18:** సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## పాలన చేతకాని కాంగ్రెస్

### మూసీ చుట్టూ ముఖ్యమంత్రి ప్రదక్షిణలు..

### ట్విట్టర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్టోబర్18 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ అభివృద్ధి, పాలన చేతకాకే కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మూసీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పాలన చేతకాకే పనికిమాలిన మాటలు, పాగల్ పనులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు పరిపాలన, అభివృద్ధి చేయడం తెలియక మూసీ మురుగులో కాంగ్రెస్ పార్టీ పొర్లుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ నేతలు తమకు అంటిన మూసీ బురదను అందరికీ అందించాలని చూస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రాజెక్టుతోనే హైదరాబాద్ అభివృద్ధి అవుతుందని చెప్పే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది చాలా ఉంది. మూసీ ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే తలసరి ఆదాయంలో (పర్ క్యాపిటా) తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ అయ్యింది. మూసీ ప్రాజెక్టులో రూ.1.50 లక్షల కోట్లు దోచుకోకుండానే జీడీపీ అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానం సాధించింది. బిల్డర్లు, రియల్టర్లను బెదిరించకుండానే ఐటీ ఎగుమతుల్లో బెంగళూరును హైదరాబాద్ దాటేసింది. విరీ బడే భాయ్ మోదీ ఐటీఐఆర్ ని రద్దు చేసినా, తెలంగాణకు ఒక్క రూపాయి సహాయం చేయకపోయినా, ఐటీ ఎగుమతుల విషయంలో 2035 నాటికి చేరుకోవాల్సిన టార్గెట్‌ని 11 ఏళ్ల ముందేగానే 2023లో చేర్చిన ఘనత కేసీఆర్ నాయకత్వానిది.



ఢిల్లీకి డబ్బు సంచులు పంపకుండానే తెలంగాణ విత్తన భాండాగారమైంది. దేశంలోనే ధాన్య సిరిగా మారింది. పేదల కంట కన్నీరు లేకుండానే పారిస్, బొగోటా, మెక్సికో సిటీ, మోంటేరియల్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ సిటీ అవార్డును హైదరాబాద్ దక్కించుకుంది. మూసీ నదికి అటు ఇటు అభివృద్ధి, ఆకాశ హర్మ్యాలు కడుతున్నప్పుడు మరి ఫోర్త్ సిటీ ఎందుకు?. మూసీ పక్కన పెట్టుబడి పెట్టేందుకు ఫోర్ బ్రదర్స్ మనీ స్పిన్నింగ్ కోసమా?. ఫ్యూచర్ సిటీ అని పొంకణాలు ఎందుకు ?. కుర్చీలో కూర్చుంటేనో, సమావేశాల్లో తల కిందకీ విలీదకీ తిప్పితేనో అభివృద్ధి జరగదు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నా అంటూ ప్రభుత్వ బడి పిల్లల పరువు తీయకు. కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు అద్భుతమైన ఇంగ్లీష్ మాట్లాడతారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు.

## మూసి ప్రక్షాళనపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం

### మూసి ప్రక్షాళన విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ రాద్ధాంతం



కేసీఆర్ ప్రభుత్వం కూడా మూసి ప్రక్షాళన చేయాలని నిర్ణయం తీసుకుంది

వాజ్‌పాయ్ హయాంలోనే నదుల ప్రక్షాళనకు అడుగు పడింది

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19.(క్విక్ టుడే న్యూస్ ) :** మూసి ప్రక్షాళన రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ప్రధాని వాజ్పేయి హయాంలోనే నదుల ప్రక్షాళనకు మొదటి అడుగు పడిందన్నారు. మూసి ప్రక్షాలన చేయాల్సిందే అన్నారు.మూసి ప్రక్షాళన విషయంలో టీఆర్ఎస్ బిజెపి పార్టీలు అనవసర రాధాంతాలు చేస్తున్నాయని అన్నారు.నల్లగొండ జిల్లా ప్రజలు ఉద్యమించడానికి సిద్దంగా ఉన్నారు అని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం కూడా మూసి ప్రక్షాళన చేయాలనీ నిర్ణయం తీసుకుంది, మూసి రివర్ ఫ్రంట్ బోర్డు ను కూడా ఏర్పాటు చేసింది అని గుర్తు చేశారు. దీనికి 16వేల 553కోట్లతో ప్రణళిక కూడా రూపోందొంచింది అని అన్నారు.ప్రతిపక్ష పార్టీలు దుర్మార్గంగా మాట్లాడటం మంచిది కాదు అని సూచించారు. భువనగిరి పార్లమెంట్ పరిధి అంతా మూసి నీళ్ళ తో వ్యవసాయం చేస్తూ ఏ పంటలు తినలేని పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీర్ తెలివి కలవాడు కానీ ఆయన ప్రదర్శిస్తున్న తీరు సరికాదు అన్నారు. ఆయన హయాంలోనే 40 అంతస్తుల భవనాలకు అనుమతులు ఇవ్వడం వల్ల, ఒక మండలంలో నివసించే అంత జనాభా, వాటిలో నివసిస్తుండడం వల్లవాటి వల్ల జరిగే లాభనష్టాలపై దృష్టి సారించలేదని,ప్రత్యామ్నాయ మార్గం చూడలేదని విమర్శించారు. ఈటెల రాజేందర్ కూడా గతాన్ని చూసుకోవాలి అని సూచించారు. ఆయన ఎందుకు విమర్శిస్తున్నారో అర్థం కావడం లేదు అన్నారు.

## ఆత్మహత్యకకు పాల్పడ్డ ప్రేమ జంట

**గుంటూరు, అక్టోబర్18 (క్విక్ టుడే న్యూస్):** గుంటూరు జిల్లాలో ప్రేమజంట బలవన్మరణానికి పాల్పడిరది. యువతి, యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. పెదకాకాని వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను దానబోయిన మహేశ్(22), నండ్రు శ్శైలజ(21)గా గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. పెదకాకాని గ్రామానికి చెందిన మహేశ్, నందిగామ మండలం రుద్రవరానికి చెందిన శ్శైలు గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. డిప÷%-%లొమా చదివిన మహేశ్.. రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో ఓ మొబైల్ స్టోర్‌లో పని చేశాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న శ్శైలజతో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఇటీవలే ప్రేమ విషయం ఇరు కుటుంబాలకు తెలిసింది. 10 రోజుల క్రితం యువకుడి తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించారు. యువతి కుటుంబసభ్యులు అభ్యంతరం తెలిపినట్లు సమాచారం. దసరా సమయంలో శ్శైలు, మహేశ్ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిపోయారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం పెదకాకాని సమీపంలో రైల్వే ట్రాక్‌పై విగత జీవులుగా కనిపించారు.

## గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు ఆందోళన



**హైదరాబాద్, అక్టోబర్18 (క్విక్ టుడే న్యూస్):** గాంధీ భవన్ వద్ద గ్రూప్ -4 ఉద్యోగ అభ్యర్థులు శుక్రవారం ఉదయం ఆందోళనకు దిగారు. కొందరు గ్రూప్ -2, గ్రూప్ -1 మెయిన్‌కు ఎంపిక అయిన వారిని గ్రూప్ 4 నుంచి వెంటనే అన్ లివింగ్ చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద పోస్టలలో ఉన్న వారు అన్ లివింగ్ ఆప్షన్ ఇవ్వాలన్నారు. వారి పోస్టులు వచ్చి వెళ్లిన తర్వాత బ్యాక్ లాగ్‌లుగా ఉంచవద్దని.. దీని వల్ల వెనకున్న అభ్యర్థులు నష్టపోతారని వాపోయారు. రెండు వేల పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందని.. వెంటనే ప్రభుత్వం స్పందించాలని గ్రూప్ -4 అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనతో గాంధీభవన్ వద్ద కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని వారిని నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా.. గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయిన విషయం తెలిసిందే.

## జానీ మాస్టార్ మంచి వాడు

### అనీ మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్, అక్టోబర్18 (క్విక్ టుడే న్యూస్):** జానీ మాస్టార్ మంచివాడని మరో లేడీ కొరియో గ్రాఫర్ అనీ మాస్టర్ కితాబునిచ్చారు. అతను నిర్దోషి అని తేలితే పరిస్థితి ఏంటని కూడా ప్రశ్నించారు. తనకు తెలిసి జానీ ఎలాంటి తప్పు చేసే మనిషి కాదన్నారు. మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కుంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్న విషయం తెలిసిందే. జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణలపై కొరియోగ్రాఫర్ అని మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం విరీడియాతో అని మాస్టర్ మాట్లాడుతూ... జానీపై కేసు పెట్టడంతో తాను షాక్‌కు గురైనట్లు తెలిపారు. నేషనల్ అవార్డ్ క్యాన్సిల్ అవటం బాధించిందన్నారు.

## ప్రాణాలతో ఉండాలంటే 5 కోట్లు ఇవ్వండి

### సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు



**ముంబై:** బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. ప్రాణాలతో ఉండాలన్నా, బిష్ణోయ్ గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ హెచ్చరించారు. ఈ మేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల వాట్సప్ నంబర్‌కు గురువారం రాత్రి మెసేజ్ చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ నంబర్ ఎవరిది, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందని కనుక్కొనే పనిలో పడ్డారు.

## గ్రూప్-1 పరీక్షలపై బిగ్ ట్విస్ట్!

**హైదరాబాద్, అక్టోబర్17, క్విక్ టుడే న్యూస్**

గ్రూప్-1 పరీక్షపై మరోసారి చుక్కెదురైంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని వేసిన పిటిషన్‌ను సింగల్ బెంచ్ కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌లో పిటిషన్ వేశారు అభ్యర్థులు. కాగా అప్పీల్ పిటిషన్ ను హైకోర్టు పాస్ ఓవర్ చేసింది.



## సీఎం చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

### ముడా కార్యాలయంలో ఈడీ సోదాలు



**బెంగళూరు:** మైసూర్ అర్బన్ డవలప్‌మెంట్ ఆథారిటీ కుంభకోణంలో కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. మైసూరులోని ముడా కార్యాల యంలో ఈడీ అధికారులు శుక్రవారంనాడు సోదాలు చేపట్టారు. హుడా భూముల కేటాయింపు వ్యవహారంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యులు, పలువురు అధికారుల ప్రమేయంపై ఆరోపణల నేపథ్యంలో ఈడీ తనిఖీలు సంచలనం సృష్టిస్తున్నాయి. ముడా కమిషనర్ రఘునందన్ సహా పలువురు అధికారులను దర్యాప్తు బృందం కలిసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.